W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక



23-3-2026

వరంగల్


03

## లక్ష గులాబీ పూలతో అమ్మవారికి లక్షపుష్పార్చన

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహటరీత్సవములులి నాల్గవ రోజుకు చేరుకున్నాయి. నాల్గవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జప హోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.


02

## సకల జీవకోటికి ప్రాణాధారం నీరు

నీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.



05

## పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ప్రజాపాలనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# దోమలు బాబోయ్ దోమలు

### దోమల సిటీగా మారిన వరంగల్ స్మార్ట్ సిటీ

### మహానగరాన్ని పీడిస్తున్న మలేరియా డెంగ్యూ


04

వరంగల్ మహానగరంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. దోమల వల్ల ప్రజలు నెల కోసారైన ఆస్పత్రుల పాలవ్వడం తప్పనిసరిగా మార్చిందని చెప్పవచ్చు. మలేరియా విభాగం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై నగర ప్రజలు మండి పడుతున్నారు. బల్దియా పరిధిలో ఉన్న 66 డివిజన్ల లోని వివిధ కాలనీలలో డ్రైనేజీ కాలువలో కనీసం దోమల మందు పిచికారి చేయడమే సిబ్బంది మరచి పోయారని ముఖ్యంగా నగరంలో దోమల నివారణకు ఫాగింగ్ ను క్రమం తప్పకుండా చేయవలసిన సిబ్బంది జాడ పత్తా లేరని ప్రజలు వాపోతున్నారు.

- మహా వరంగల్ బ్యూరో

### బల్దియా తీరుపై మండిపడుతున్న నగర ప్రజలు

# సకల జీవకోటికి ప్రాణాధారం నీరు

## మంత్రి దనసరి అనసూయ సీతక్క.. నీటిని పొదుపుగా వాడటం మనందరి బాధ్యత.. ఎమ్మెల్యే రేవూరి, జిల్లా కలెక్టర్







**మహా వరంగల్ బ్యూరో:** నీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. మానవ మనుగడకు నీరు అనేది ప్రాణాధారం నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రతి ఇంటిలో నీటి సంరక్షణ పై అవగాహన పెంచితేనే సమాజం మొత్తం నీటి సంక్షోభాన్ని అధిగమించగలమని హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో అంతర్జాతీయ జల దినోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క , కలెక్టర్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు గ్రామ బొడ్రాయి నుండి గ్రామపంచాయతీ వరకు భారీ ర్యాలీ తో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగా ప్రపంచ నీటి దినోత్సవాన్ని నేడు జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ద్వారా పంపిణీ చేస్తున్న శుద్ధ నీరు, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుండి వినియోగించే నీరు గురించి అధికారులు డెమో ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించు కోకపోతే రానున్న రోజుల్లో మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకున్నప్పుడే భావి తరాలకు నీటి ఇబ్బందులు ఏర్పడవని పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విచ్చలవిడిగా నీటిని వృధాచేయడం వల్ల నీటిని కొనుక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. చెట్లు పెంచని పక్షంలో రానున్న రోజుల్లో గాలిని సైతం కొనాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలకు సమీపంలోని చెరువులను కాపాడుతూనే అడవులను కాపాడుకోవాలని, సూచించారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. వాటర్ ప్లాంట్ల పై ఆధారపడకుండా గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధమైన నీరు వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పంటలకు అధిక రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నారని, వాటి వినియోగాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువులు వినియోగం పెరగడంతో క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని అన్నారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథ నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవనానికి మూలాధారమైన పంచభూతాలైన గాలి నీరు నిప్పు ఆకాశము భూమిని ఇంత పరిశుభ్రంగా ఉంచితే మన తోపాటు భవిష్యత్ తరాలకు అంతా మేలు కలుగుతుందన్నారు. రాబోయే తరాలకు పర్యావరణం పంచభూతాలను పరిరక్షించుకోవాల్సిన ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు.విలువైన నీరును వృధా చేయవద్దని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. నీటిని పొదుపుగా వాడుతూ భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుతం నీటి వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, నీటి వృథాను తగ్గించడం, చెరువులు, కుంటలు, కాలువలను పరిరక్షించడం అత్యంత అవసరమని తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇచ్చి శుద్ధమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లోనూ గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, మిషన్ భగీరథ ఈఈ గాయత్రి, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# కుమ్మరులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

**మహా వరంగల్ బ్యూరో:** కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆకారపు రాజగోపాల్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగశాయిపేట లో శ్రీ శాలివాహన (కుమ్మరి) డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక సంఘం భవనంలో ఆదివారం శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఆకారపు రాజగోపాల్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆవునూరి రవి కందికొండ మోహన్ తో కలిసి శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ దేశానికి పరిపాలించిన చక్రవర్తుల్లో శాలివాహన చక్రవర్తి పాత్ర ప్రాధాన్యత సంతరించుకుందని, శాలివాహన శకంతో శక పురుషుడిగా శాలివాహన చక్రవర్తి చరిత్ర పుటల్లో నిలిచారాని అన్నారు. శాలివాహన చక్రవర్తి ధైర్యసాహసాలు, ప్రజల పట్ల నిబద్ధత, న్యాయ పాలన నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. సమాజ అభివృద్ధికి ఐక్యత ఎంతో అవసరమని, ముఖ్యంగా యువత అన్ని రంగాలలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుమ్మరి సమాజం తమ సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ ఆధునిక రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాజగోపాల్ ను సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఆవునూరి కుమారస్వామి, కార్యవర్గ, సర్వ సభ్యులు ఆవునూరి మల్లేశం, ఆవునూరి రాజ్ కుమార్, సముద్రాల రాజు, ప్రకాష్, కందికొండ ముఖేష్, కొన్నే మల్లేశం, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**లబ్ధిదారులకు రూ.20 20 500 లక్షల చెక్కులు పంపిణీ**



**తొర్రూరు మహా:** సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు ఓ వరం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44,పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచుల తో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు.నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, నాయకులు పింగిలి ఉష,ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి,బసన బోయిన రాజేష్ యాదవ్,ముద్దం మహబూబ్ రెడ్డి, ప్రతి కంఠం దేవేందర్ రాజు పాల్గొన్నారు.

## డ్రగ్స్, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

**తొర్రూరు మహా:** దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో శనివారం సాయంత్రం సర్పంచ్ నల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో డ్రగ్స్ రోడ్డు భద్రతా నియమాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఐ గణేష్ , దంతాలపల్లి ఎస్సై రాజు పాల్గొని రోడ్డు భద్రత లో భాగంగా హెల్మెట్ ను ధరించాలని లేకుంటే అనేక ప్రమాదాల్లో మరణించే వారి సంఖ్య అధికంగానే ఉంటున్నాయని ప్రాణాలు చాలా విలువైనవని ప్రజలకు అవగాహన కల్పించారు, డ్రగ్స్ అనే మత్తు పదార్థాల బారినపడి యువత భవిష్యత్తును కోల్పోవద్దని తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించినందుకు సర్పంచ్ పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# లక్ష గులాబీ పూలతో అమ్మవారికి లక్షపుష్పార్చన

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహటరీత్సవములులి నాల్గవ రోజుకు చేరుకున్నాయి. నాల్గవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జప హోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ లక్షపుష్పార్చన కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా వాస్తవ్యులు మైనింగ్ వ్యాపారవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, బాల జననీ దంపతులు దాతలుగా వ్యవహరించారు. ఆదివారం కావడంతో భక్తులు సుదూర ప్రాంతాల నుండి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు సత్వర దర్శన ఏర్పాట్లు దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్నలు పర్యవేక్షించారు.

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

**హన్మకొండ మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయాన్ని చేయడానికి నిరసిస్తూ ఆదివారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను కాల్చి నిరసన వ్యక్తము చేయడం జరిగింది.

అనంతరం ఆ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల మనోజ్ మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి తీరా అన్యాయం చేసిందని మండిపడ్డారు మొత్తం బడ్జెట్ 3.24234 లక్షల కోట్లు కాగా విద్యారంగానికి 26.674 కోట్లు కేటాయించడం సిగ్గుచేటన్నారు కేవలం 8.22% శాతం కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. కాగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలకు రు. 5,000 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కు రు. 500 కోట్ల విద్యా కమీషన్ సిఫారసులను పెడచెవిన పెట్టిన రాష్ట్ర బడ్జెట్ విద్యా కమీషన్ బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో 15% నిధులు కేటాయిస్తామన్న హామీని కూడా నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాక అనేకమంది



ఇబ్బందులు గురవుతున్నారని దానిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ యూనివర్సిటీలో ఇప్పటిక తీవ్ర ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించడం సరైంది కాదని అన్నారు దీనిని అన్ని వర్గాల వారు వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పై పునరాలచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్ అజయ్ రమేశ్ అంజి కుమార్ తదితరులు ఉన్నారు.

# దోమలు బాబోయ్ దోమలు



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. దోమల వల్ల ప్రజలు నెల కోసారైన ఆస్పత్రుల పాలవ్వడం తప్పనిసరిగా మార్చిందని చెప్పవచ్చు. మలేరియా విభాగం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పై నగర ప్రజలు మండి పడుతున్నారు. బల్దియా పరిధిలో ఉన్న 66 డివిజన్ల లోని వివిధ కాలనీలలో డ్రైనేజీ కాలువలో కనీసం దోమల మందు పిచికారి చేయడమే సిబ్బంది మరచి పోయారని ముఖ్యంగా నగరంలో దోమల నివారణకు ఫాగింగ్ ను క్రమం తప్పకుండా చేయవలసిన సిబ్బంది జాడ పత్తా లేరని ప్రజలు వాపోతున్నారు. ప్రజా సమస్యల పై పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యానికి నగరంలో తిరుగుతున్న దోమలే సాక్ష్యంగా నిలిచింది. ఒక్కో దోమ పెద్ద గండు చీమ మించేంతగా ఎదిగి ప్రజల రక్తాన్ని తాగేస్తున్నాయి. దోమ కాటుతో అనేకమంది డెంగ్యూ మలేరియా వ్యాధుల భారిన పడుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో ఇదే పరిస్థితి నెలకొంది. పేదలు నివసించే కాలనీల్లో పరిస్థితి మరీ దారుణంగా మారింది. నగర శివారు ప్రాంతాల్లోనూ దోమలు రాజ్యమేలుతున్నాయి. సాయంత్రం ఆరింటి నుంచి దోమలు చెవుల్లో జోరీల్లాగా శబ్దాలు చేస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. దోమలతో అనారోగ్యంపాలవుతున్నామని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో దోమకాటు బాధితుల కేసులు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. నగరంలో దోమల నివారణ కోసం బల్దియా చేపడుతున్న చర్యలు అంతంత మాత్రమేనని చెప్పాలి. ఏ డివిజన్లో ప్రజలను ఆరా తీసిన తమ ప్రాంతాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయడం లేదనే సమాధానమే ఎక్కువగా వినిపిస్తోంది. అదీగాక.. ఫాగింగ్ ఆటోలు కొన్ని మూలన పడ్డాయి. ఫాగింగ్ యంత్రాలు కూడా సరిగా పని చేయడం లేదు. ఎప్పుడో ఒకసారి ఫాగింగ్ చేస్తున్నప్పుడు కిరోసిన్ వాసనతో కూడిన పొగ తప్ప దోమల నివారణ మందు ఏమాత్రం పనిచేయడం లేదని ప్రజలు చెబుతున్నారు. బల్దియా లో ఫాగింగ్ మిషన్లు, ఆటోలు లేవా ఉంటే ఈ దుస్థితి ఎందుకు నెలకొంది అని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. నగరంలో పూర్తిస్థాయిలో దోమల నివారణ మందు పిచికారీ చేయడంలో బల్దియా అధికారులు చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. అయినా రోజువారీగా దోమల నివారణ కోసం 66 లీటర్ల పెట్రోల్, 330 లీటర్ల డీజిల్, సంబంధిత కెమికల్స్ వాడకానికి రూ.50 నుంచి 60 వేలు, కాగా నెలకు రూ.18 లక్షలు, ఏడాదికి రూ.2 కోట్ల 16 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు అధికారులు లెక్కలు చూపుతున్నట్లు తెలుస్తోంది. వాటా ధనం ఎవరికి చెందా లో వారికి చెందడంతో దోమల నివారణ చర్యల పై సంబంధిత అధికారులు సమీక్షించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. చివరకు సంబంధిత అధికారులు దోమల నిధులు కూడా నొక్కేస్తున్నారని బల్దియా వింగ్ పై నగర ప్రజలు మండి పడుతున్నారు.

## గంజాయి రహిత గ్రామాలే మన లక్ష్యం

**గ్రామాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి**

**తొర్రూరు పోలీస్ ఇన్స్పెక్టర్ గణేష్**



**తొర్రూరు మహా:** గంజాయి రహిత గ్రామాలుగా మార్చడమే మనందరి లక్ష్యం అని తొర్రూరు పట్టణ సి ఐ గణేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని వెలికట్ట గ్రామంలో సిఐ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు గంజాయి రహిత గ్రామంగా వెలికట్టను ఉంచాలని కోరుతూ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న వివిధ రుగ్మతలు రూపు మాపాలంటే ప్రజలందరి సహకారం కావాలన్నారు. అలాగే సైబర్ నేరాల పై రోడ్డు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పిస్తూ గ్రామంలోని ద్విచక్ర వాహనము గల ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని , గ్రామంలో సీ.సీ కెమెరాలు ,ఏర్పాటు చేసుకోవాలని ఇందుకు గ్రామసభ ఏర్పాటు చేసుకొని తీర్మానం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , వార్డ్ మెంబర్ల తో పాటు ఎస్సై అంజమ్మ తో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

**మహా వరంగల్ బ్యూరో:** పరకాల నియోజకవర్గం దామెర మండలం కొగిల్వాయి గ్రామానికి చెందిన గోల్కొండ సరోజన ఇటీవల మరణించగా ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించడం తో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల్ అధ్యక్షులు జంగిలి నాగరాజు కొగిల్వాయి గ్రామ సర్పంచి చుక్క వనిత మహేందర్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవం






**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. రంగోలి ముగ్గులు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా మితంగా వినియోగించాలని సూచించారు. భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ విధానాలు, నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. నీరు జీవానికి మూలాధారం కావున భవిష్యత్ తరాల కోసం దాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి విధానాన్ని డెమో ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ సునీత, వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, కొత్తపల్లి సర్పంచ్ సునీత, స్థానిక అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**మహా వరంగల్ బ్యూరో:** ప్రజాపాలనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని 30.. 59వ డివిజన్లలో సుమారు రూ.85 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్లకు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సీసీ రోడ్లు లేని కాలనీలను పూర్తిగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గానికి సమృద్ధిగా నిధులు అందుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో వరంగల్ నగరంను హైదరాబాద్‌కు సమానంగా అభివృద్ధి చేసే దిశగా కార్యాచరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని, ప్రతి వర్గానికీ ప్రయోజనం చేకూరేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన-2027 నిర్వహణపై శిక్షణా కార్యక్రమం

**మహా వరంగల్ బ్యూరో:** జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి సరైన శిక్షణ ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆదివారం బొల్లికుంట లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరం (కంప్యూటర్ ల్యాబ్)లో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జనగణన--2027 నిర్వహణ పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛార్జ్ సెన్సస్ క్లర్కు లు, టెక్నికల్ అసిస్టెంట్ల కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, జనగణన ప్రక్రియ పై పూర్తి అవగాహనతో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి సరైన వివరాలను సేకరించడం సిబ్బందిపై ఉన్న ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి విధివిధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. విధుల్లో నిబద్ధతతో పనిచేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సెన్సస్ అధికారి (డీఆర్ఓ) విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి చంద్రకళ, వరంగల్ ఆర్డీఓ సుమ, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత అధికారులు (ఎంపీఎస్‌వోలు), టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య తో ఉత్తమ భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.. కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**హనుమకొండ మహా:** హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం తిరుమలగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదివారం సందర్శించి పాఠశాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని 8..10 వ తరగతుల విద్యార్థినులతో మాట్లాడి, వారి చదువు ప్రగతిని, పరీక్షలకు సన్నద్ధతను గురించి తెలుసు కున్నారు. పదో తరగతి విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయాలని సూచించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని కూడా పరిశీలించి నాణ్యత ప్రమాణా లను పాటించాలని అధికారులకు సూచించారు. పాఠశాలకు





సంబంధించిన వివిధ అంశాలపై ప్రత్యేక అధికారి వాసవి కలెక్టర్ కు వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

## పేదలు ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా సంగెం మండలం కేంద్రంలోని రైతు వేదిక నందు ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ తో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తుందని అన్నారు. 65 మంది లబ్ధిదారులకు 65 లక్షల 7540 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్, 48 మంది లబ్ధిదారులకు 16 లక్షల 36 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1071 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 56 లక్షల 21వేల 724 రూ లను పంపిణీ చేసామన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.



# సోషల్ మీడియా ప్రభావంపై అవగాహన

## తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్

**మహా వరంగల్ బ్యూరో:** ఈనెల 27-29 తేదీలలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీ ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ లో, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ , మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా సంయుక్తంగా సోషల్ మీడియా ప్రభావం మంచీ, చెడూ అనే అంశం పై నిర్వహించిన సదస్సుకు వక్తగా ప్రముఖ వెబ్ సైట్ ది వైర్ వ్యవస్థాపక ఎడిటర్ ఎం కె వేణు హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు సీనియర్ పాత్రికేయులు సోమశేఖర్ అధ్యక్షత వహించగా, మెఫీ మేనేజింగ్ ట్రస్టీ, ఐజేయు మాజీ అధ్యక్షులు డి.అమర్ స్వాగతోపన్యాసం చేసారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే విరాహత్ అలీ, కే రాం నారాయణ, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, వి. యాదగిరిల తో పాటు పలువురు పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు హాజరయ్యారు.

# నగరాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం సిపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు తో పాటు సంబంధిత అధికారులతో కలిసి భద్రకాళి బండ్, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా హంటర్ రోడ్ లోని చారిత్రక వరంగల్ నగరానికి తలమానికంగా నిలుస్తున్న భద్రకాళి బండ్ (బయోడైవర్సిటీ పార్క్) కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యాటకుల సౌకర్యార్థం భద్రకాళి బండ్ హంటర్ రోడ్ వైపు చేపడుతున్న రెండో దశ అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాడ వీధుల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, మధ్యలో 9 నవగ్రహ దీవులను సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణలోనే తొలిసారిగా భద్రకాళి సరస్సు పై సుమారు రూ. 60 కోట్ల అంచనా వ్యయంతో కేబుల్ కార్ గ్లాస్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, దీనివల్ల వరంగల్ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు పర్యాటకుల కోసం ఫుడ్ స్టాల్స్, బోటింగ్ సౌకర్యాలను మరింత మెరుగు పరుస్తామని తెలిపారు.



భద్రకాళి సరస్సు చుట్టూ జరుగుతున్న మాడ వీధుల నిర్మాణం, ఘాట్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ ఆధ్యాత్మికత దెబ్బతినకుండా పనులు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సుమారు రూ. 3.5 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా కొత్తగా మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు, ఆకర్షణీయమైన బటర్ ఫ్లై పార్క్ నిర్మాణం, పిల్లల కోసం అత్యాధునిక ఆట పరికరాలతో కూడిన చిల్డ్రన్ ప్లే ఏరియా, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటు, గార్డెన్ లోపల కొత్తగా లోటస్ పాండ్ (తామర కొలను) తో పాటు ఔషధ మొక్కల పెంపకం పనులను పరిశీలించారు.

# అంగన్వాడీ టీచర్లకు కొత్త ఫోన్లు



**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలోని అంగ న్వాడి టీచర్లకు కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. పోషణ్ ట్రాకర్ ద్వారా అంగన్వాడీ వివరాలను అప్డేట్ చేసేందుకు ఇదివరకే గత ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పాతబడిపోవడంతో కొత్త ఫోన్లు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పది రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ఆ ఫోన్లను అందజేయనున్నట్లు సమాచారం. కొత్తగా 4జి ర్యామ్, 64 జీబి మెమొరీ సామర్థ్యం ఉన్న ఫోన్లను ఇవ్వనున్నారు. అంగన్వాడీ టీచర్ ప్రతిరోజు ఫోన్ లో పోషణ్ ట్రాకర్ యాప్‌లో 14 రకాల వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.

# క్షిపణి దాడిలో మహబూబాబాద్ జిల్లా వాసి మృతి

**మహా వరంగల్ బ్యూరో:** సౌదీ అరేబియా ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఒక నిరుపేద కుటుంబంలో తీరని శోకాన్ని నింపాయి. మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన రవిగోపాల్ అనే వ్యక్తి సౌదీలో జరిగిన క్షిపణి దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఉపాధి నిమిత్తం గత కొంతకాలంగా సౌదీ అరేబియాలో ఉంటున్న రవిగోపాల్, ఇరాన్ జరిపిన డ్రోన్ క్షిపణి దాడుల సమయంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు ఆయన మరణవార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.